మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం - 8 - జూన్ - 2025 : పేజీలు 8

# సమిష్టి కృషి ద్వారా క్రీడలో రాణింపు



**క్రీడా కారులకు ప్రభుత్వ విప్ కాలవ సూచన**

**రాయదుర్గం జూన్ 7 మనం న్యూస్ :** క్రీడాల పట్ల గ్రామీణ యువతలో ఉత్సాహం, ఆసక్తి పెంపొందించటానికి కాలవ ఫౌండేషన్ కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ సారథ్యంలో కే సి ఎల్ - 2 క్రికెట్ లీగ్ పోటీలు శనివారం ముగిశాయి. సోమవారం నుండి

మిగతా 2లో

# నన్ను నడిపించిన నాన్నను ఎప్పటికీ మరువలేను



- ధర్మవరపు కొండన్న జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత
- కొండన్న ఘాట్ వద్ద ఘనంగా నివాళులు... అన్నదాన కార్యక్రమం

మిగతా 2లో



# అపరిష్కృత భూముల్లో తహసిల్దార్ జోక్యం



*సత్యసాయి జిల్లా పెనుగొండ రెవెన్యూ డివిజన్ లో ఒక తహసీల్దార్ అక్రమార్జన కోసం రియల్టర్ అవతారం ఎత్తాడు. భూతగాదాలను పరిష్కరించాలని తాసిల్దార్ వద్దకు వచ్చే బాధితులను బెదిరించి భయాందోళనలకు గురి చేస్తున్నాడు. అదే తరహాలో అవతలి వ్యక్తులను కూడా పిలిపించి ఆందోళన చెందే విధంగా చేస్తున్నాడు. ఇరువురిని నియోజకవర్గంలో ప్రముఖులుగా ఉన్న ఇద్దరిలో ఎవరో ఒకరి దగ్గరికి పంపి ఆ వివాదాస్పద భూమిని వారిలో ఒకరికి అగ్రిమెంట్ అయ్యేవిధంగా చూస్తున్నాడు.*

- రియల్ ఎస్టేట్ ముసుగులో కోట్లకు పడగలు
- రికార్డులు బాగున్నాయి కానీ నాయకులు చెప్పాలి అంటున్న అధికారి
- పెనుగొండ డివిజన్‌లో వివాదాస్పదంగా ఆ అధికారి

**అనంతపురం జూన్ 7 మనంబ్యూరో :** ఈ విధంగా వివాదాస్పద భూములన్నింటిని ఆ ముగ్గురు నాయకులకు దక్కే విధంగా చేయడంలో తహసిల్దార్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నాడు. ఈ విధంగా ఆ తహసిల్దార్ రియల్ ఎస్టేట్ ముసుగులో వందల కోట్లు సంపాదిస్తున్నాడు. దీనికి తోడు ఆ తహసిల్దార్ పరిధిలోని అనేక మంది రైతులు తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రతి సోమవారం కలెక్టరేట్ కు క్యూ కడుతున్నారు. అన్ని రికార్డులు సరిగా ఉన్న పనిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడు. పేద రైతుల పట్ల కనీసం కనికరం లేని కసాయిగా మారుతున్నాడు. ఆయన కార్యాలయంలో ఎప్పుడూ బ్రోకర్లతో సమావేశాలు, బాతాకానీలు, బ్రోకర్లు వెళ్లే దాక ఎన్ని గంటలైనా రైతులు బయట వేచి ఉండాల్సిందే, అదేవిధంగా అక్రమ మార్గంలో కోట్లకు పడగలెత్తిన తహసీల్దార్‌విలాసాలకుకూడా కొదవ లేదు. ఆ తహసీల్దార్ విలాసాల కోసం నిత్యం బెంగళూరుకు వెళుతున్నట్లు సమాచారం. అన్ని రికార్డులు సక్రమంగా ఉన్న వీలునామా మ్యుటేషన్లను కూడా రిజెక్ట్ చేశాడు. వందల సంఖ్యలో ముటేషన్లను కారణం లేకుండా రిజెక్ట్ చేశాడు. నేటి నుంచి వరుస కథనాలు.. ఆ తహసిల్దార్ పేరు ఏమి ? ఆయన ఏ మండలానికి

మిగతా 2లో

## కూటమి మంత్రి సత్యకుమార్ యాదవ్ కర్నాటక ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత నీకు ఎక్కడిది?

- కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజం



**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** కర్నాటక రాజధాని బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన సంఘటన పట్ల ఏమాత్రం ఇంకిత జ్ఞానం కూడా లేకుండా కర్నాటక ప్రభుత్వంపై ఏపీ ఎన్‌డిఏ కూటమి రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ సత్య కుమార్ యాదవ్ విమర్శించే స్థాయి నీది కాదని కర్నాటక ఉప ముఖ్యమంత్రి, కర్నాటక రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డికె శివకుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమె త్తారు. శనివారం తన కార్యాల యంలో ఏర్పాటు చేసినమీడియాసమావేశంలోడికె శివకుమార్

మిగతా 2లో

## ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాక

# డిజిటల్ ఆరోగ్య సేవలు,ఎన్ఫోర్స్మెంట్‌పై దృష్టి సారిస్తాం..

**అనంతపురం జూన్ 7 మనం న్యూస్ ప్రతినిధి :** ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాక డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం విజయవాడ లోని ఓ హోటల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖలో చోటు చేసుకుంటున్న మార్పులు, ప్రగతికి కారణమైన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకు,డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియ చేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబు దారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలోపై అధికారుల నుంచి కింది స్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగా మన్నారు.తద్వారా ప్రజలకు అందుతున్న నాణ్యమైన సేవలు,మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రామాణికం అన్నారు.అంతే కాక 2024-25లో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందన్నారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారన్నారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే

మిగతా 2లో




- లక్ష ప్రాంతాలలో 2 కోట్లకు పైగా భాగస్వాములతో యోగాంధ్ర కార్యక్రమంతో ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు వేస్తాం..
- కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

## అపరిస్కృత భూముల్లో తహసిల్దార్ జోక్యం

చెందిన అధికారి ? ఆయన రిజెక్ట్ చేసిన ముటేషన్ల సంఖ్య ఎంత ? ఆఇద్దరికి కట్టబెట్టిన భూములు ఎన్ని ? విలాసవంతమైన జీవితం ఎవరితో గడుపు తున్నాడు ? వివాదాస్పద భూములు ఏవి ? బాధితులు ఎంతమంది ఉన్నారు ? ఏ ఏ గ్రామాల్లో ఉన్నారు ? అనే ఒక్కో అంశంపై, ఒక్కో రోజు పూర్తి వివ రణాత్మక వరుస కథనాలు నేటి నుంచి పాఠకుల కోసం అందించనున్నాము.

## సమిష్టి కృషి ద్వారా క్రీడలో రాణింపు

సెమీ ఫైనల్స్ ఆ తరువాత గెలుపొందిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. సెమీ ఫైనల్ చేరుకున్న జట్లకు శనివారం కాలవ ఫౌండేషన్ ద్వారా వివిధ రంగుల జెర్సీ, లోయర్స్ అందచేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాల ద్వారా యువతలో కలసి పనిచేసే తత్వం, సమాజంపట్ల సేవ దృకృథం అలవరుతాయన్నారు. క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించడమే పోటీల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు మరోసారి సూచించారు. ఎవరు గెలిచినా వారంతా మన రాయదుర్గం వాసులేనని గుర్తు చేశారు. లీగ్ పోటీలు ముగిసిన తరుణంలో సెమీ ఫైనల్ కు ఎంపికైన జట్లు తమలోని లోటుపాట్లను సరిదిద్దుకొని మరింత మెరుగైన క్రీడా ప్రదర్శన చేయాలన్నారు. సాధించాలనే పట్టుదల, అంకితభావం ఉన్నంత శిఖరాలు చేరుకోటానికి దోహదపడతాయన్నారు. ఈ పోటీలకు అనూహ్యమైన స్పందన రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 205కు టీంలు పాల్గొన్నాయన్నారు. ఫైనల్ విజేతకు రూ.లక్ష నగదు బహుమతితో పాటు ఎన్టీఆర్ ట్రోఫీ అందచేయటం జరుగుతుందన్నారు. మీ అందరి ఆదరాభిమానాలతో కేసిఎల్భవిషత్లో నిర్వహించే కార్యక్ర మాల్లోనూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్ ల నిర్వహణ బాధ్యతలు చేపట్టినవారు, పాలుపంచుకున్న వారంతా తదుపరి పోటీలు పూర్తయ్యే వరకు పాల్గొని తగిన సహాయ, సహకారాలు అందిం చాలనిఆయనకోరారు. కార్యక్రమంలో కాలవ భరత్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం





**సింగనమల జూన్ 7 మనంన్యూస్ :** శింగనమల మండలం గురుగుంట్ల గ్రామంలో మృతిచెందిన మాచర్లప్ప కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన నాగులగుడం వెంకటరమణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుగుంట్ల గ్రామానికి చెందిన మాచర్లప్ప ఉదయం గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని మాచర్లప్ప పార్థివ దేహానికి పూలమాల లేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు.మాచర్లప్ప తనకు మంచి మిత్రుడని తను చేసే ప్రతి కార్యక్రమంలో మాచర్లప్ప పాల్గుంటూ ఉత్సాహంగా ఉండేవాడని గుర్తు చేసుకున్నారు అలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని తెలిపారు.అనంతరం శింగనమల మండల కేంద్రంలో వెంకటరమణ మిత్రుడు భాస్కర్ భార్య క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని దాసరి వెంకటరమణ మండల కేంద్రంలో భాస్కర్ ఇంటికి వెళ్లి పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అలానే కుటుంబ సభ్యులను వెంకటరమణ మిత్రుడైన భాస్కర్ ను పరామర్శించారు

## ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాక డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్మెంట్పై దృష్టి సారిస్తాం..

నిర్మిం చిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత వైసిపి ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా,తమ కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు.ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు. రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారన్నారు. ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబో తున్నామని తెలిపారు. క్యాన్సర్ గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభు త్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముంద ుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేప్పట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు.

సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పులను తన నివేదికలో వెల్లడించడం జరిగిందన్నారు.ముఖ్యంగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది హాజరు 2023-24లో నమోదైన దానికంటే గతేడాదిలో 7.42 శాతం నుండి 14.20 శాతానికి పెరిగిందన్నారు.సిబ్బంది హాజరు మెరుగవడంతో ఓపీ సేవలు 8 శాతం, ఐపి సేవలు 17.61 శాతం మేరకు పెరిగాయన్నారు.రోగ నిర్ధారణ పరీక్షల్లో 7.20 శాతం వృద్ధి నమోదు కావడం జరిగిందన్నారు.ఈ మార్పుల కారణంగా ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం భారీగా పెరిగినట్లు ఐవిఆర్యస్ సర్వేల్లో వెల్లడైందన్నారు. ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది కొరతను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం 8,619 నియామకాల్ని చేపట్టి 2,362 వైద్యుల్ని, 209 ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించిందన్నారు.ఎన్సీడీ 3.0 సర్వేలో భాగంగా రాష్ట్రంలో 18 ఏళ్ల వయసుకుమించిఉన్న 4.1కోటిజనాభాలో 2.71 కోట్ల మందికి నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ చేయడం జరిగిం దన్నారు.రాష్ట్రంలోని 69 లక్షల మంది స్కూలు విద్యార్థుల్లో 58 లక్షల మందికి వివిధ లోపాల్ని గురించి సర్వే చేశారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడిసూచనలమేరకుజూన్21నప్రపంచయోగదినోత్సవం సందర్భ ంగారాష్ట్రవ్యాప్తంగాఒకలక్షప్రాంతాల్లో2కోట్లపైగాభాగస్వాముల తోఆరోగ్యా ంధ్రప్రదేశ్ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహి స్తున్నామ న్నారు.రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు, నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాం గాన్నిపటిష్టంచేసేవిషయంపైదృష్టిసారిస్తామనిమంత్రిసత్యకుమార్ యాదవ్వెల్ల డించారు.సమావేశానికి వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు,కమీషనర్డాక్టర్జి.వీరపాండియన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి మంత్రి సత్యకుమార్ యాదవ్ కర్నాటక ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత నీకు ఎక్కడిది?

మాట్లాడుతూ తిరుపతి ముక్కోటి ఏకాదశి రోజు టికెట్ల తొక్కిసలాటలో 6మంది మరణిస్తే మంత్రి సత్య కుమార్ స్పందించక పోవడం ఏంటని,ఆది మీకు కనపడలేదు? అంటూ ప్రశ్నించారు.అదేవిదంగా సింహాచలంలో గోడ కూలి 7 గురు మరణిస్తే బిజెపి మంత్రిగా ఉన్న యాదవ్ అదికూడా మీకు కనపడలేదా నన్నారు.కడపలో 3 ఏళ్ల పాపని చంపేస్తే మంత్రి సత్య కుమార్ కనీసం నోరు మెదపక పోయారే అంటూ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఏపీలోని కూటమిపాలనలోఇలాంటి దారుణమైన సంఘటనలు చోటు చేసుకుంటే నోరు మెదపనికూటమి మంత్రి యాదవ్ కర్ణాటక మంత్రి మండలిని ప్రశ్నించటం చూస్తుంటే దయ్యాలు వేదాలు అల్లినట్లుందని డి కెశి ఇద్దేవా చేసారు. కర్నా టకలోమీకు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అక్కడ అధికారంలో ఉందన్న అక్కసుతోనే కదా ఇలాంటి ద్వంద్వ ప్రమాణాలు చేస్తు న్నారని డికెశి తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న తప్పులను ముందుగా మంత్రిసత్యకుమార్ప్రశ్నించి అప్పుడు మాట్లాడండి అంటూ ఉప ముఖ్య మంత్రి చురకనంటించారు.కూటమి ప్రభుత్వంలో ఉన్నబిజెపిమంత్రిసత్యకుమార్ యా దవ్కర్నాటకమంత్రిమండలినివిమర్శించడంమీవిజ్ఞతకేవదిలేస్తున్నా మనికర్నాట కరాష్ట్రఉప ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డికె శివకుమార్ తెలిపారు.

## నన్ను నడిపించిన నాన్నను ఎప్పటికీ మరువలేను

**అనంతపురం జూన్ 07 మనంన్యూస్ ప్రతినిధి :** నా చేయిపట్టుకుని నడిపించి.. నా జీవన ప్రయాణంలో ఎన్నో కష్టాల్లో తోడున్న నా తండ్రి ధర్మవరపు కొండన్నను ఎప్పటికీ మరువలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో కొండన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తన తల్లి, సోదరుడు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి కొండన్న ఘాట్ వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈసందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి ఆమె నెమరు వేసుకున్నారు. ఒకప్పుడు చేయి పట్టి బడికి పంపించి.. పెళ్లి చేసి, భర్త మరణంతో దుఃఖసాగరంలో ఉన్నప్పుడు చేయి పట్టి నిలబెట్టి.. అనుక్షణంనావెంటఉన్నవ్యక్తినాతండ్రియనిఅన్నారు. నా కష్ట సుఖాల్లో ఎప్పుడూ తోడుగా ఉన్నారన్నారు. తండ్రి మరణం అందరి బిడ్డల్లాగే తనకు కూడా తీరని లోటన్నారు.. ఆయన్ని ఎప్పటికీ మరువలేనని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## మండలానికి చేరిన విత్తన వేరుశనగ కాయలు

- ఎంఏవో శేఖర్ నాయక్



**అగళి,జూన్ 07 మనంన్యూస్:** మండలంలోని రైతు సేవ కేంద్రాలకు 680 క్వింటాల్ విత్తన వేరుశెనగ కాయలు చేరాయని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండ లానికి ఇప్పటిదాకా వచ్చిన వేరుశనగ కాయలు 95 శాతం నాణ్యమైనవిగా ఉన్నాయని అన్నారు. అవసరమైన రైతులు డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఈనెల పది నుంచి పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వం రైతులకు మరింత వేరుశనగ కాయలు అవసరమైతే అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు.కావున అవసరం ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## బాల్య వివాహాలను బహిష్కరిద్దాం

**రాయదుర్గం జూన్ 7 మనంన్యూస్ :** సంప్రదాయం పేరిట మూఢ నమ్మ కాల ఊబిలో చిక్కుకొని ఆడుతూ పాడుతూ చదువుకునే వయసులో బాలి కలకువివాహాలుచేయడం దుర్మార్గమని వాటిని బహిష్కరించాలని ఉప ఆరోగ్య విద్యాధికారి కించే లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని కదిరంపల్లి గ్రామంలో కిషోరీలకు బాల్యంలో వివాహాల వల్ల జరిగే అనర్ధాలు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలు చెబుతూ తల్లిదండ్రులు బాలికలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం క్షమించరాని నేరమన్నారు. అలాంటి తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయి, బాల్యంలో వివాహాలు చేస్తేబాలికలు తల్లిదండ్రులను ప్రశ్నించాలని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని, 1098కిఫోన్చేసితెలపాలనిబాలికలకుసూచించారు. తాము చదువుకుంటా మని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు తెలుపుతూ నినాదాలుచేశారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రామాంజనేయులు, సుజాత ఆరోగ్య కార్యకర్త కొల్లమ్మ అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# 8న హేమావతిలో సీనియర్ సిటీజన్ల యోగా శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



**– తహసీల్దార్ లక్ష్మీ నరసింహం**

**అమరాపురం,జూన్ 07,మనం న్యూస్:** ఇదే నెల 8న ఆదివారం అమరాపురం మండలం లోని ప్రసిద్ధగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నిర్వహించే సీనియర్ సిటీజన్లకు యోగా శిక్షణ తరగతులను జయప్రదం చేయాల్సిందిగా తహసీల్దార్ లక్ష్మీ నరసింహం తెలిపారు.శనివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా హేమావతిలో ఆదివారం ఉదయం 6-30 గంటలకు నిర్వహించే సీనియర్ సిటీజన్లు యోగా శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు పాల్గొంటార న్నారు.ఆదివారం హేమావతిలో నిర్వహించే సిటీజన్లు యోగా శిక్షణ తరగతుల ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని అయన తెలిపారు. కావున మండలంలోనిసీనియర్‌సిటీజన్లు,ప్రజాప్రతి నిధులు, అన్ని శాఖలకు సంబందించిన అధికా రులు, సిబ్బంది,సచివాలయంసిబ్బంది,ఉపాధిహామీ పథకంసిబ్బంది,పౌరులు,నాయకులు,యువ కులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగా శిక్షణ తరగతులనువిజయవంతంచేయాల్సిందిగా తహసీల్దార్‌లక్ష్మీనరసింహం కోరారు.ఈ కార్యక్ర మంలో మండలసర్వేయర్,మండలరెవెన్యూఇన్స్పెక్టర్ విన్సంట్‌పాల్‌సీనియర్‌అసిస్టెంట్ రజతకుమారి, తది తరులు,విఆర్ఓలు,కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

# సేవ్ ఆర్‌డిటి మాజీ ఎంపి తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రలో అమరాపురం ఎంపీపీ ఈరన్న



**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** సేవ్ ఆర్‌డిటి కోసం అనంతపురం మాజీ ఎంపి,వైసీపీ పొలిటికల్ అడ్వా జర్ కమిటీ సభ్యులు,కల్యాణ దుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రలో అమరాపురం ఎంపీపీ ఈరన్న పాల్గొన్నారు. శనివారం శెట్టూరు మండలం,యాటకల్లు గ్రామం వద్ద సేవ్ ఆర్ డి టి పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ మాజీ ఎంపి తలారి రంగయ్య వెంట ఎంపీపీతో పాటు,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,వైసీపీ నాయకులు రామ మూర్తి,గంగన్న తదితరులు పాదయాత్ర చేసారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కరువు కాటకాలకు నిలయమైన ఉమ్మడి అనంతపురము జిల్లా రైతులకు,పేదప్రజలకు, విద్యార్థులకు ఆండగా నిలుస్తూ వివిధ సేవలను అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్‌డిటి)కి ఎఫ్ సి ఆర్ ఏ ను రద్దు చేయడం నిరసిస్తూ మాజీ ఎంపి రంగయ్య కల్యాణదుర్గం నియోజక వర్గం నుంచి సేవ్ ఆర్‌డిటి అన్న నినాదంతో పాదయాత్ర చేపట్టడం హర్షించ దగ్గ విషయమన్నారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలకు తక్కువ ఖర్చులతో మరుగైన వైద్యం,ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు విద్య,గూడు లేని పేదలకు స్వంత పక్క ఇళ్ళు నిర్మాణం,రైతులకు పండ్ల తోటలు పెంపకంనకు చేయూతనివ్వడం తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్‌డిటికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ ను పునఃరుద్దరించాలని, యథావిధిగా ఆర్ డి టి సేవలు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీపీ ఈరన్న కోరారు.ఈ కార్యక్రమంలో శెట్టూరు ఎంపీపీ,వైసీపీ సీనియర్ నాయకులు సోమనాథరెడ్డి,భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు దళితులు,పేదప్రజలు పాల్గొన్నారు.

# మడకశిర ఆమిదాలగొందిలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్



**– మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప**

**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** మడకశిర మండలంలోని ఆమిదాల గొంది,మడకశిర పట్టణంలోని రైతు సేవకేంద్రాలలో శనివారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అధిక మోతాదులో ఉపయోగించే ఎరువులు, పురుగుల మందులకు స్వస్థి చెప్పి, పంటల సాగులో రైతులు వైవిధ్యతను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గం శాస్త్రవేత్తలు హరిణి, శిరీష లు రైతులకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ఏడు వందల జిల్లాల్లో రెండువేల కంటే ఎక్కువగా శాస్త్రీయ బృందాలు గ్రామాలలో పర్యటించి నూతన సాంకేతికత, కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల పై సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన పద్ధతులు, వంగడాల విషయాలు, నానో ఎరువులు, డ్రోన్ స్ప్రేయింగ్, పశు పోషణ తదితర అంశాల పై పాల్గొంటున్నారని అయన తెలిపారు.పంటల సాగులో అనువైన విత్తనాలు, రకాలు వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు పాటించడం, తక్కువ మందుల పిచికారీ తదితర అంశాలు అధిక దిగుబడులపై ఆధార పడి ఉంటాయన్నారు. వేరుశెనగ, మొక్కజొన్న, రాగి, ప్రతి పంట సాగుకు ముందు పచ్చి రొట్ట ఎరువులు వేయడం ద్వారా భూసారం పెరుగుతుంది అయన తెలియ జేశారు. అనంతరం భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను వారు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వాటి నివారణ చర్యల గురించి రైతులతో చర్చించడం జరిగిందన్నారు. వివిధ రంగాల్లో కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చే సబ్సిడీ పథకాల గురించి వివరించారు. రైతుల నుండి సేకరించిన మట్టి నమూనాలను పరీక్ష చేయించి వచ్చిన ఫలితాలను రైతులకు వివరించి వారికి అందజేయడం జరిగిందన్నారు. ఇస్కో టోకియా ఇన్సూరెన్స్ కంపెనీ ఫీల్డ్ మేనేజర్ అశోక్ మాట్లాడుతూ పంట రుణాలు తీసుకోని రైతులు జూలై 15వ తేదీలోగా పంట బీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మే 29 నుంచి జూన్ 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు డాక్టర హరిణి తెలిపారు.ఈ కార్యక్రమంలోశాస్త్రవేత్తలుడాక్టర్‌శిరీష, రైతు సేవ కేంద్ర సిబ్బంది మమత, స్రవంతి, నాగలక్ష్మి , మడకశిర ప్రకృతి సేద్య టీం లీడర్ రమేష్, ఇఫ్కోటోకియాఫీల్డ్‌మేనేజర్‌అశోక్,ప్రకృతి సేద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్సీపి సత్యసాయి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోవింద నాయక్

**నంబుల పూలకుంట జూన్ 7 మనంన్యూస్ :** మండల పరిధి వెలిచలముల ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ రోజున మిఠాయిలు పంచుతూ తినిపిస్తూ ఆనందంగా వారితో వైఎస్ఆర్సిపి ఎస్టి జిల్లా సెల్లు అధ్యక్షుడు గోవింద నాయక్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మహమ్మద్ ప్రవక్త యొక్క దీవెనలు ప్రతి ముస్లిం సోదరులకు అందాలని కోరుకుంటూ వెలిచలముల గ్రామంలో ముస్లిం సోదరులకు ఇంటింటికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# సీఐ బోయ శేఖర్‌కు గోరంట్ల మైనార్టీల ఘన సన్మానం..



**గోరంట్ల జూన్ 7 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులందరూ బక్రీద్ పండుగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. గోరంట్ల పట్టణంలో బక్రీద్ పర్వదిన సందర్భంగా నూతన ఈద్గా మైదానం వద్ద సిబ్బందితో బందోబస్తు నిర్వహించిన సీఐ బోయ శేఖర్ కుమైనార్టీనాయకులుషేక్అజ్మతుల్లాఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలు శాలువాతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా సిఐ శేఖర్ ముస్లిం మైనార్టీలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు, భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాల తోప్రశాంతంగాజరుపుకోవాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మౌలానా మహమ్మద్, అబ్దుల్ ఫైజ్, అహమద్, ఫరూక్ , మునీర్,శంషుద్దీన్, షౌకత్, జియవుల్లా, షఫివుల్లా,భాషా, రఫీక్,అబ్దుల్ హక్,అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు

# ఘనంగా బక్రీద్ పర్వదినం జరుపుకున్న ముస్లిం సోదరులు



**కుందుర్పి,జూన్ 07,మనంన్యూస్ :** మండలంలోని నిజవల్లి గ్రామంలో ముస్లీం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగ పర్వదినాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని ముస్లింలందరూ కలిసి ఉదయాన్నే ఈద్ ప్రదేశానికి వెళ్లి, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ ప్రదేశంలో ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగం, భక్తి, విశ్వాసాలకు ప్రతీక ఈ పర్వదినం. ఈ పండుగ రోజు ప్రతి ముస్లిం సోదరుడు ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం, కరుణ ఐక్యత అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైఫుల్లా, సికిందర్, ఇంతియాజ్, అన్వర్, మున్నా తదితరులు పాల్గొన్నారు..

# త్యాగం సహనం ఐకమత్యానికి, ప్రతీక బక్రీద్

**టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున**

**బెలుగుప్ప జూన్ 7 మనం న్యూస్ :** త్యాగం, సహనం ,ఐకమత్యానికి ప్రత్యేక బక్రీద్ పండుగ అంటూ తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం ఆయన ముస్లిం లతో కలిసి బక్రీద్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ ప్రవక్త, ఇబ్రహీం ,త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణు లందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున మరియు అతని స్నేహితులైన అనిల్ స్వామి, కృష్ణమూర్తి షావుకారి, శివకుమార్ తదితరులతో కలిసి తన చిన్ననాటి స్నేహితుడైన అమీర్ భాషకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.



# 9న మడకశిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవంను జయప్రదం చేయండి

– టిడిపి బీసీ సెల్ నాయకుడు మంజు తారక్



**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** ఇదే నెల 9న మడకశిరలో జరగనున్న మార్కెట్ యార్డ్ నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంను జయప్రదం చేయాల్సిందిగా అమరాపురం మండలం బీసీ సెల్ నాయకుడు,కనక నపల్లి మంజు తారక్ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నేడు మడకశిర పట్టణ సమీపంలోని హిందూపురం రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో ఉదయం 10గంటలకు మార్కెట్ యార్డు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరోత్సవంనకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొంటా రన్నారు.కావున మండలంలోని టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకరోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా బీసీ సెల్ నాయకుడు మంజు తారక్ కోరారు.



మర్తాడు గ్రామం గోరకాటి రామాంజనేయులు 40 వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

# 9న గుడిబండలో యోగాంధ్ర ర్యాలీని జయప్రదం చేయండి

– ఎంపీడీఓ డాక్టర్ కేశవరెడ్డి



**గుడిబండ,జూన్ 07,మనంన్యూస్:** ఇదే నెల 9న సోమవారం మండల కేంద్రమైన గుడిబండలో తలపెట్టిన యోగాంధ్ర ర్యాలీని జయప్రదం చేయాల్సిందిగా గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవరెడ్డి తెలిపారు.శనివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ఎస్ చేతన్ వారి ఆదేశాలమేరకు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమ వారం ఉదయం 9గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ చేపట్టడం జరుగుతుం దన్నారు.కావున మండలంలోని ప్రజాప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు,సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీలు,ఆశా వర్కర్లు,యువకులు,నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాల్సిందిగా ఎంపీడీఓ కేశవరెడ్డి కోరారు.

# అమరాపురం ప్రముఖ ఆగమప్రవీణులు నరసింహబట్టర్ మరణం దురదృష్టకరం

– నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్ రఘువీరారెడ్డి



**అమరాపురం,జూన్ 07,మనంన్యూస్:** అమరాపురం పట్టణంనకు చెందిన ప్రముఖ ఆగమ ప్రవీణులు,నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు ఎన్.నరసింహబట్టర్ అకాల మరణం దురదృష్టకరమని,ఎంతో బాధకరమని నీలకంఠాపురం దేవస్థానములు కమిటీ చైర్మన్,మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు.స్వామి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని అయన దేవుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.నరసింహబట్టర్ కుటుంబంతో తమ కుటుంబానికి ఉన్న బంధంను స్మరించుకుంటూ తమ బాధను వ్యక్తం చేసారు.

# ఆదినారాయణ యాదవ్ నీ కుతంత్రాలు మానుకో



- ఒక ఆడపడుచు కంట కన్నీరు ఒలికితే నీకు పుట్టగతులు ఉండవు
- పరుల సొమ్ము పాముతో సమానం అన్న సంగతి గుర్తెరిగి మసులుకో
- ప్రజా తిరుగుబాటులో నీకు భంగపాటు తప్పదు
- ఉమ్మడిఅనంతపురం జిల్లాలో అజాతశత్రువుగా .. జీవనం సాగిస్తున్న
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి జూన్ 7 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పై... శనివారం మాజీ మంత్రి పుట్టపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నల్లమాడ మండలం ఎద్దుల వారి పల్లికి చెందిన ఓ అంగన్వాడీ కార్యకర్త కు జరిగిన అన్యాయంపై తాను అప్పట్లో అనగా వైసీపీ ప్రభుత్వ హయాంలో అండదండలుగా ఉండి ఆమెను ఒక కామాంధుని నుంచి కాపాడి ఆమెకు అన్ని విధాల సహాయం చేసిన సంగతి జగమెరిగిన సత్యం అని పల్లె స్పందించారు. అయితే ఆమె అప్పట్లో తనకు ఓ వైసీపీ నాయకుని నుండి తనకు జరిగిన అన్యాయాన్ని నాయకుని లైంగిక వేధింపులను పల్లె రఘునాథ్ రెడ్డి అడ్డుకొని తనకు న్యాయం చేసి తనకు అండగా నిలిచాడు. అయితే సదరు ఆదినారాయణ యాదవ్ తన భూకబ్జాలకు భూదందాలకు పల్లె రఘునాథ్ రెడ్డి అడ్డుగా ఉన్నాడని.... సదరు అంగనవాడి కార్యకర్త మీడియా సమావేశంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకుడు తనకు చేసిన అకృత్యాన్ని మీడియాతో మాట్లాడిన వాస్తవ విషయాలను పక్కన పెట్టి ఆ స్థానంలో అనగా ఆ మాటల స్థానంలో ఇతర నీచమైన మాటలను రికార్డ్ చేసి తనపై కట్టుకథలు అల్లి పబ్బం కడుపుకుంటున్న ఆదినారాయణ యాదవ్ నీకిది తగునా అని పల్లె సూటిగా ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాను లక్షలాదిమంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యను అందించానన్నారు. సామాన్య లెక్చరర్గా పనిచేసే రాత్రి పగలు కష్టపడి తాను ఈ స్థానానికి ఎదిగిన ఒదిగి ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థికంగా సామాజికంగా అండదండలుగా ఉంటున్నారన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో అజాతశత్రువుగా పేరుగాంచిన తనపై ఆదినారాయణ చేస్తున్న ఆరోపణలు ఏమాత్రం సబబుగా లేవన్నారు. అతను చేస్తున్న ఆరోపణలు ఏ ఒక్కటి నిజమైన రాజకీయ సన్యాసం చేస్తానని పల్లె తీవ్రంగా హెచ్చరించారు. కేవలం ఒక ఆడబిడ్డ ను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై అబాండాలు వేస్తే సహించేది లేదన్నారు. సోషల్ మీడియా వేదికగా సదరు అంగన్వాడీ టీచర్ మాటలను వక్రీకరించడం నీ కుటీల కుతంత్ర రాజకీయ కుట్రలకు నిదర్శనంగా నిలిచిందన్న సంగతిఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి ఒక్కరికి తెలుసునని పల్లె ధ్వజమెత్తారు. నీ విన్నీ జిమ్మిక్కులు చేసిన అవాకులు చవాకులు పేలిన కొండను చూసి కుక్క మొరిగినట్లుగా ఉంటుందని ఆయన ఎద్దేవ చేశారు. అంతేకాక తనపై ఎంతో నమ్మకంతోను విశ్వాసంతోను ఉన్న పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మీకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పల్లె తీవ్రంగా హెచ్చరించారు

# మతసామరస్యాన్ని కాపాడుకుందాం – సిపిఎం



**అనంతపురం, జూన్07, మనంన్యూస్:** బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా సిపిఎం పార్టీ నేతలు మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఈద్గా కు ప్రార్థనల కోసం వచ్చు ముస్లిమ్ సోదరులకు స్థానిక హెచ్ ఎల్ సి కెనాల్ దగ్గర ఉన్న సిపిఎం స్థూపం దగ్గర సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో మంచి నీరు సరఫరా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన రాష్ట్రంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టి, మత కల్లోలాలను సృష్టించడానికి ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు చేస్తున్న ప్రయత్నాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లాంటివారు తోడ్పడుతున్నారని విమర్శించారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ కలిసి ఐక్యంగా ఎదుర్కోవాల్సిన ఉగ్రవాదాన్ని మతం రంగు పులమడం మంచిది కాదన్నారు. పవన్ కళ్యాణ్ లాంటివారు ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలతో జత కలిసి ముస్లింలంతా ఉగ్రవాదులే అని పేర్కొనడం, వారిని దేశం విడిచి వెళ్లిపోవాలని అర్థంలో మాట్లాడడం దారుణమన్నారు. జాతీయ ఐక్యతకు, మతసామరస్యానికి ఇవి తోడ్పడదని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి మెలిసి రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసే విధంగా తోడ్పడాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల మధ్య చిచ్చు రగిలించాలని ఎవరు చూసినా వారికి సరైన రీతిలో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. మతసామరస్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ప్రకాష్, జీవ, రాజు, మసూద్, ఇందిరా గాంధీ నగర్శాఖకార్యదర్శిఅంజి,మోహన్,వన్నూరప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



**గుత్తి రూరల్ జూన్ 07 మనంన్యూస్ :** గుత్తి పట్టణం లోని తాడపత్రి రోడ్డు నందు గత కొన్ని రోజులుగా ప్రమాదాలు జరగడం వల్ల కొందరు గాయపడ్డారు కొందరు ప్రాణాలు కోల్పోవడం జరిగింది కావున స్థానిక ప్రజల కోరిక మేరకు వారి రక్షణార్థం వాహనాలు వేగంగా పోవుటన నివారించడానికి గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి తనయుడు యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో గుత్తి పట్టణ సిఐ వెంకటేశ్వర్లు సహకారంతో టిడిపి పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి ఆధ్వర్యంలో శనివారం తాడపత్రి రోడ్డు నందు నాలుగు చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయిం చడం జరుగుతుంది. వాహనాలు పట్టణంలో ప్రవేశించగానే వేగాన్ని తగ్గించుకొని వెళ్లి ప్రజలు సురక్షితంగా ఉండేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని వాహన డ్రైవర్లకు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ సూచించడం జరిగింది. పట్టణ ప్రజలు వేగాన్ని నిరోధించి, వాహనదారులు హెల్మెట్ ధరించి వారి ప్రాణాలను కాపాడుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు నిరంతరకృషి

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను కలిసిన నల్లాని రాజేశ్వరి




**అనంతపురం, జూన్ 7 మనం న్యూస్ :** మహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు సమిష్టికృషి సాగించాలని ప్రముఖ సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారత సాధన దిశగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. శనివారం తిరుపతి పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను రాజేశ్వరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా. శైలజకు దుశ్శలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. బాలికా విద్య, బాలలహక్కుల పరిరక్షణ, మహిళా సాధికారత తదితర అంశాలపై తాను రాసిన వ్యాసాల సంపుటి "సాధికారత" పుస్తకాన్నిరాజేశ్వరిఅందజేశారు.మూడు దశాబ్దాలుగా తాను చేస్తున్న కృషిని వివరించారు. బహుముఖ సేవలందిస్తున్న రాజేశ్వరిని డాక్టర్ శైలజ ప్రత్యేకంగాఅభినందించారు.తిరుచానూరుశ్రీ పద్మావతిఅమ్మవారిదర్శనంఅనంతరంఆలయ ప్రాంగణంలోకలుసుకునిపలువిషయాలపై చర్చించారు.

# అప్పు చెల్లించాలని ఇంటికి తాళాలు : ఆరుబయట బాధితులు



## గొల్లపురంలో వెలుగు చూసిన ఘటన

**హిందూపురం జూన్ 07 (మనం న్యూస్) :** ఓ వ్యక్తి మరణించి దాదాపు 5 సంవత్సరాలు అయి ంది. అయితే మరణించిన వ్యక్తి తనకు 50వేల రూపాయలు ఇవ్వాలని ఇటీవల ఓ మహిళా మృతి చెందిన కుటుంబ సభ్యులను డిమాండ్ చేస్తూ ఆఖరికి ఇంటి వారిని బయటికి గెంటేసి తలుపులకు తాళాలు వేసిన ఘటన గొల్లాపురం గ్రామంలో వెలుగు చూసింది, తన భర్త అప్పు తీసుకున్నట్లు ఎలాంటి ఆధారం లేకపోయినా అప్పు చెల్లించాలని ఇబ్బందులు పెడుతూ ఆఖరికి తన ఇంటికి తాళాలు వేసి తన కుటుంబ సభ్యులను బయటకు గెంటేసి ఇబ్బందులు పెడుతున్నారని గంగమ్మ అనే బాధితురాలు హిందూపురం రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది, గత ఐదు సంవత్సరాల క్రితం తన భర్త హ నుమప్ప మరణించడం జరిగిందని బాధితురాలు గంగమ్మ తెలిపారు, తన భర్త మృతి చెందడంతో సంసార జీవనాల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతూ కూలి పనులు చేసుకుని తనకున్న ముగ్గురు పిల్లలను పెంచి పోషిస్తున్నాను, అయితే ఇటీవల హిందూపురం రూరల్ అప్పులకుంట గ్రామానికి చెందిన అంజక్క అనే మహిళ ఆమె కుమారుడు సుధాకర్ ఎప్పుడు పడితే అప్పుడు తన ఇంటి వద్దకు వచ్చి నీ భర్త 50వేల రూపాయలు అప్పు తీసుకున్నాడని ఆ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని గంగమ్మ పేర్కొన్నారు, తన భర్త చనిపోయి ఐదు సంవత్సరాలయింది అప్పుడే అడగకుండా ఇప్పుడు ఏ విధంగా అడుగుతారు అప్పు తీసుకున్నట్లు ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని అడిగితే తమపై దబాయించు మాట్లాడుతున్నారన్నారు, 5 జూన్ గురువారం అంజక్క ఆమె కుమారుడు సుధాకర్



ఇంటి వద్దకు వచ్చి అసభ్య పద జలాలతో దూషిస్తూ తమను ఇంటి నుండి బలవంతంగా గెంటేసి ఇంటికి తాళాలు వేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది, ఇంటి తలుపులకు తాళాలు వేయడంతో తన పిల్లలు తో ఆరుబయట బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు.



# చల్లాపల్లి బాబురెడ్డి పార్థివదేహానికి ఘన నివాళి అర్పించిన ప్రముఖులు

**హిందూపురం జూన్ 07 (మనం న్యూస్):** పెనుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి బాబురెడ్డి నిన్నటి రోజు బెంగళూరులో గుండెపోటుతో మృతి చెందారు. సోమందేపల్లి మండలం చల్లాపల్లి గ్రామం నందు చల్లాపల్లి బాబు రెడ్డి వారి నివాసం వద్దకు శనివారం చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను



పరామర్శించడం జరిగింది.అనంతరము అంత క్రియలలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత చల్లాపల్లి బాబు రెడ్డి భౌతికకాయం వద్ద వైఎస్ఆర్సిపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ తో పాటు కర్ణాటక యలహంక ఎమ్మెల్యే విశ్వనాథ, హిందూపురంనియోజకవర్గంఇంచార్జ్దీపికమ్మ , రాష్ట్ర మహిళావిభాగంప్రధానకార్యదర్శిచౌళూరు మధు మతి రెడ్డి,పార్టీనాయకులు,కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. ఆప్త మిత్రుడికి వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, చల్లాపల్లిగ్రామప్రజలు చివరిగా వీడ్కోలు పలికారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగం విచారణ చేయాలి



## టిడిపి నాయకుడు దండు ఓబులేసు

**చెన్నేకొత్తపల్లి జూన్ 7 మనంన్యూస్:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నేత, జిల్లా ఉపాధ్యక్షులు దండు ఓబులేసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని నాగసముద్రం పంచాయతీలో నీ నాగసముద్రం ఎర్రజిన్నన్నగారిపల్లి (కొండకిందపల్లి) పల్లన్నగారి పల్లి గ్రామాలలో గత ఆరునెల వ్యవధిలో సుమారు 12 లక్షలు పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీతో కలిసి పంచాయతీ సర్పంచ్ భర్త మొండిగంట్ల ఓబులేసు స్వాహా చేసినట్లు ఆరోపించారు. 15 వ ఫైనాన్స్ నిధులలోనే దాదాపు 12 లక్షల రూపాయలు పంచాయతీ సెక్రటరీ తో కుమ్మక్కయి నిధులు స్వాహా చేశారు అని ఆయన తెలిపారు. చివరికి క్లాప్ మిత్రగా పిలువబడే పంచాయతీలో పనిచేసే వారి జీతాలు సైతం నాగసముద్రం పంచాయతీ సర్పంచ్ భర్త అకౌంట్లోకి జమ అవ్వడం జరిగింది, ఒకే పనికి రెండు సార్లు బిల్లు చేసుకోవడం వీరి అవినీతికి నిదర్శనమని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని విచారణ జరిపి, తగుచర్యలు తీసుకోవాలని అధికారులకు దండు ఓబులేసు మీడియా ముఖంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఉపేంద్రంనారాయణరాజు, తిమ్మప్ప, కొండ కింద మల్లికార్జున, పల్లెన్నగారిపల్లి అయ్యన్న, అక్కులప్ప, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వాలి

## ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం

**అనంతపురం, జూన్ 7 మనంన్యూస్ :** ప్రభుత్వం ఇటీవల ప్రతిభ చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డుల పేరుతో రూ.20 వేల నగదు, సర్టిఫికెట్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పరిమితం చేసి పేద విద్యార్థులకు ఈ అవార్డులు ఇవ్వాలని ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు ఇస్తే రిజర్వేషన్ వర్గాల విద్యార్థులు తీవ్ర అన్యాయానికి గురవుతారన్నారు. మీరిచ్చే అవార్డులన్నీ కూడా ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులకు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అమ్మ ఒడి ప్రైవేట్ స్కూళ్లలో చదివిన విద్యార్థులకు ఇవ్వడం మంచిదికాదని..ఆనాడేతామువ్యతిరేకించా మన్నారు.నేడుఅవార్డులుపేదవిద్యార్థుల ప్రతిభను గుర్తించాలనేదితమడిమాండ్ అని, అలాకాకుండా ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకుగంఇకొడుతున్నఅధికారులనుప్రభుత్వం ఎలా ప్రోత్సహిస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయాలని ఆయన కోరారు.



# మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టండి : ఎస్టీయూ



**అనంతపురం, జూన్ 07, మనంన్యూస్ :** ప్రస్తుతం జరగబోవు ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ వెబ్ ఆప్షన్స్ వద్దని మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. నాసిరకం సాఫ్ట్ వేర్ వలన ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్స్ చాలా ఇబ్బంది పడ్డారు. అలాగే కొందరికి ప్లేస్‌లు కూడా సరిగా రాలేదు. ఒక పోస్ట్ ఉంటే ఇబ్బందికి ఆర్డర్స్ వచ్చాయి. ఎస్జిటిలు ఎక్కువ ఆప్షన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టితప్పకుండా మాట ఇచ్చిన ప్రకారంగా మాన్యువల్ కౌన్సిలింగ్ పెట్టాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

## – క్రమశిక్షణకు మారు పేరుగా తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యనందిస్తున్న ఏకైక కళాశాలగా గుర్తింపు

**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** శనివారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మడకశిర లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం పట్ల విద్యార్థుల తల్లీతండ్రులు,ప్రజలు తమ హర్షం వ్యక్తం చేసారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన శ్రీ వెంకటేశ్వర కళాశాల యాజమాన్యం పట్ల ఈ ప్రాంత ప్రజల్లో పెరుగుతున్న నమ్మకం విశ్వాసం.ముఖ్యంగాసాధారణ ఫీజులతో కార్పొరేట్ స్థాయి కళాశాలకు దీటుగా ఫలితాలు సాధించడం ఎంతో అభినందనీయంగ్రామీణ ప్రాంత విద్యార్థుల తో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఏకైక విద్యాసంస్థగా నిలిచిన మడకశిర శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల.ఇంటర్ ఫలితాల్లో అసాదారణ ఫలితాల తో ప్రతిభను చూపిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులకు నియోజకవర్గం ప్రజలు శుభాకాంక్షలు తెలియ జేయడం విశేషం.కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ప్రత్యేక కృషితో,కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తూ నేడు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ సత్తా చాటిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు.



# ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు : సంగీత కచేరీ




**హిందూపురం జూన్ 07 మనంన్యూస్ :** స్థానిక పట్టణం నానప్ప నగర్‌లో గల కెవిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు సంగీత కచేరీనిర్వహిస్తున్నట్లు మంచు మ్యూజిక్ మెలోడీస్ ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు గాజుల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి పట్టణ ప్రముఖుల చేత నివాళులర్పించిన తదుపరి బాలసుబ్రమణ్యం ఆలపించిన పాటలను సంగీత కళాకారుల ద్వారా పట్టణ ప్రజలకు వినిపిస్తారని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ సంగం శ్రీనివాసులు, హిందూపురండిఎస్పికేవీమహేష్‌హాజరవుతున్నట్లుఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు -సంగీత కళాకారులు - సంగీత అభిమానులు, కళా పోషకులు హాజరై విజయవంతం చేయాలని శ్రీనివాసులు కోరారు.

# ఏ గ్రేడ్‌కి చేరిన అనంత వైద్య కళాశాల

**- న్యూరో సర్జరీ విభాగములో 4 సీట్లు కు ఈ సంవత్సరం అడ్మిషన్ చేరడానికి అనుమతి ఇస్తూ వెబ్సైట్‌లో పెట్టిన నేషనల్ మెడికల్ కమిషన్**

**- ఆనందంలో అనంత వైద్య కళాశాల సిబ్బంది**

**అనంతపురం సిటీ ప్రతినిధి, జూన్ 7, మనంన్యూస్:** జాతీయ వైద్య మండలి అనంత వైద్య కళాశాలలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగానికి నాలుగు సీట్లను ఈ సంవత్సరం అడ్మిషన్స్ లో పొందుపరుస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది అని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు తెలిపారు. ఈ సంవత్సరమే నలుగురు న్యూరో సర్జరీ విభాగంలో వైద్య విద్యలో విద్యార్థులుగా చేరబోతున్నందుకు ఆనందంగా ఉందని, అనంత వైద్య కళాశాల ఏ గ్రేడ్ కు చేరుకోవడం గర్వకారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో కూడా నాలుగు సీట్లకు ఎన్ ఎంసీకి అనుమతి కోరడం జరిగిందని వచ్చే సంవత్సరం పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో కూడా సీట్లు రాబోతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్స్ మాణిక్యరావు తెలిపారు.

# అగళిలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**అగళి,జూన్ 07 మనంన్యూస్ :** మండల కేంద్రమైన అగళి లో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలను ఘనంగా శనివారం జరుపుకున్నారు ఈ సందర్భంగా శనివారం ఉదయం మండల కేంద్రంలోని జామియా మసీద్ నుండి ర్యాలీగా రామాపురం వద్ద ఉన్న ఈద్గా మైదానానికి చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం మత పెద్దలు ముతవల్లీలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ ముస్లింలకు ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ అని అన్నారు. ముస్లింలు తాము సంపాదించిన కొంత మొత్తంలో దానం చేయడం పండుగ ప్రత్యేకత అని అన్నారు.ఈ పండుగను ఎందుకు చేసుకుంటారు పండుగ ప్రత్యేకత గురించి వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బంధు మిత్రులందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు.మండలంలోని అగళి,ఆర్ జి పల్లి, హనుమనపల్లి,నరసంబూది, మధూడి,ముత్తేపల్లి తదితర గ్రామాల ముస్లిం సోదరులు ర్యాలీగా వెళ్లి ఈద్గా మైదానం చేరుకొని ప్రార్ధనలు నిర్వహించారు.



# ఘనంగా బక్రీద్ పండగను జరుపుకున్న ముస్లిం సోదరులు



**అమడుగురు జూన్ 07, మనంన్యూస్ :** మండల కేంద్రం గ్రామీణ ప్రాంతాలలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బిసి.కాలనీలో గల ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంతేకాకుండా వారు బక్రీద్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. తదుపరి ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ నుతెలుపుకున్నారు. అనంతరం ముస్లిం పెద్దలు, ముత్వల్లీలు మాట్లాడుతూ భక్తి.. త్యాగాల సమ్మేళనమే బక్రీద్ అని తెలిపారు. ఈ పర్వదినాన మాంసాన్ని పంచు కోవడం కూడా ఒక విశేషమైన సాంప్రదాయమని తెలిపారు. పేదలకు బంధువులకు సొంత కుటుంబానికి ఈ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి పంచడం వల్ల పరస్పర మానవ సంబంధాలు బలపడతాయని తెలిపారు. ఇది ఒక ఆచారమే కాదు ఒక సాంఘిక బాధ్యత అని కూడా తెలిపారు. ఈ సందర్భంలో ప్రవక్త నల్లల్లాహు అలైహి వ సలాం వారి ప్రవచనం మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. బక్రీద్ అనేది ఒక పండుగ మాత్రమే కాదు అని, ఇది భక్తి, త్యాగం, ప్రేమ ,సహనం ,సమానత్వం, మానవతా విలువల ఉత్కృష్ట రూపము అని తెలిపారు. మనతోపాటు మన చుట్టుపక్కల వారిని కూడా మన సంతోషములో భాగస్వాములను చేయాలి అని తెలిపారు. అంతేకాకుండా పేద సాధన పట్ల కరుణతో, సేవాభావంతో వ్యవహరించాలని, నిజమైన త్యాగము అంటే బక్రీద్ పండుగ అని వారు స్పష్టం చేశారు



# వికసిత్ భారత లక్ష్యంగా బిజెపి పని చేస్తుంది

**- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థానం మరింత శక్తివంతంగా మారుతుంది - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ,జిల్లా బిజెపి అధ్యక్షులు జియం శేఖర్**



**పుట్టపర్తి జూన్ 7 మనం న్యూస్ :** వికసిత భారతదేశపు అమృతకాలంలో సేవా, సు పరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణ 11 సంవత్సరాల నరేంద్రమోది పాలన వికసిత్ భారత్ అమృత కాల్‌యోగా దే....డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదానం,ఇందిరాగాంధీ అప్రజాస్వామిక ఎమర్జెన్సీ దే తదితర కార్యక్రమాలపై శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ అధ్యక్షతన పుట్టపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని లక్ష్యాలను దిశా నిర్దేశించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వికస్వాద లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని, 2004 నాటికి భారతదేశం పూర్తిగా వికసిత దేశంగా మారాలన్న దృష్టితో ఏర్పడిన అభిప్రాయం , భారతదేశం స్వతంత్రం సాధించి 100 సంవత్సర పూర్తి అయ్యే సమయానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన దేశంగా నిలిపే లక్ష్యంతో నరేంద్ర మోడీ పని చేస్తున్నారని, ఆర్థిక అభివృద్ధి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తీర్చిదిద్దడం ఉత్పాదికతను పెంచడం ఉద్యోగ అవకాశాలను సృష్టించడం, మ్యాన్ ఫాక్చరింగ్ గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలలో అభివృద్ధి సమాజ పరంగా సమగ్రత సామాజిక సమానత్వం, లింగ సమానత్వం, విద్యా వృద్ధి ఆరోగ్య సదుపా యాల బుద్ధి పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం పరిశుభ్రమైన పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ పునర్పాదక శక్తుల ప్రోత్సాహం, కాలుష్యం నీటి వనరుల పరిరక్షణ సాంకేతికత ఆధారిత అభివృద్ధి డిజిటల్ ఇండియా, అభియాన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ స్పేస్ టెక్నాలజీ వంటి రంగాలలో ముందంజ, భారత విలువలు మరియు సంస్కృతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధి సంస్కృతి బాసలు సంప్రదాయాలను గౌరవిస్తూ ఆధునికతను అంగీకరించడం భారత యువతకు ఒక ప్రేరణత్మక దిశను చూపుతుంది దీని ద్వారా ప్రభుత్వ విధానాలు పెట్టుబడులు సంస్కరణలు ఒక దీర్ఘకాలిక దుష్ట కోణంతో అమలవుతాయి, ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థానం మరింత శక్తివంతంగా మారుతుందని ఆయన తెలిపారు

# పురంలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు





**హిందూపురం టౌన్ జూన్ 07 (మనంన్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా హిం దూపురం పట్టణంలో బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. పట్టణం మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే ఈద్గాళకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలలో పాల్గొన్నారు. బక్రీద్ పండుగ త్యాగం, భక్తి విశ్వాసాలకు ప్రతీక ఈ బక్రీదు పర్వదినం. ముస్లిం సోదరులు ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం,కరుణ,ఐక్యత ఒక నిదర్శనం. బక్రీద్ పర్వదిన ప్రార్థనలలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిని చాటుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే భక్తిశ్రద్ధలతో ఈద్గా మైదానంలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ప్రార్థనలలో లోక కళ్యాణం కోసం ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలను తెలుపుకున్నారు.పట్టణ వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి,అధికారులకు, ముస్లిం మత పెద్దలు,ముస్లిం సోదరులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం వ్యాప్తంగా ముస్లింలు,పట్టణ ముస్లిం ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిని చాటు కున్నారు.



## విద్యతో వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి

- శ్రీ చైతన్యలో నిబంధనలకు విరుద్ధంగా రకరకాల గ్రూపులు
- విద్యార్థులను యంత్రాల్లాగా తయారు చేస్తున్న వైనం
- అనుమతులు లేకుండా.. నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి
- 9 నుంచి జిల్లావ్యాప్తంగా శ్రీచైతన్య ఎదుట ఆందోళనలు
- డీఈఓకు వినతి పత్రం అందజేసిన ఐక్య విద్యార్థి నేతలు
- అనుమతుల్లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలకు విద్యార్థులను చేర్పించకండి.. ప్రకటన విడుదల చేసిన డీఈఓ




**అనంతపురం, జూన్ 7 మనంన్యూస్ :** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తూ అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న, విద్యను దోపిడీ చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ ప్రసాద్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో రుద్రంపేట బైపాస్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య 10 బ్రాంచ్‌కి అనుమతి లేదన్నారు, పాముురాయిలో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల సీబీఎస్ఈకి అనుమతి లేకపోయినా.. తల్లితండ్రులకు సీబీఎస్ఈ అని మాయమాటలు చెబుతూ తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. కర్నూలులో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నగరంలో గుల్జార్ పేటలో ఉన్న శ్రీచైతన్య 8వ బ్రాంచ్‌కి 8, 9, 10 తరగతులకు అనుమతులు లేకపోయినా.. విద్యార్థులను చేర్చుకొని తరగతులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ జిల్లావ్యాప్తంగా పుస్తకాలకు టెక్నో, సి బ్యాచ్, ఐకాన్, ఐపిఎల్, ఎంపిఎల్ గ్రూపుల పేర్లు ఏర్పాటు చేసుకొని 10 వేల నుంచి 22 వేల వరకు పుస్తకాలను జొమాటో, స్విగ్గీలాగా ఇంటికి డోర్ డెలివరీ చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గ్రూపులు కాకుండా విద్యార్థులలో భేదాలు వచ్చే విధంగా రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క ఫీజు ఏర్పాటు చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ క్లోజ్ అని, ప్రతి శ్రీచైతన్య బ్రాంచ్‌లో ఏర్పాటు చేశారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముంటే అడ్మిషన్లు ఎలా అయిపోతాయని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులను క్రీడలు ఆడిరచకుండా కేవలం విద్యార్థులను యంత్రాల్లాగా తయారు చేసే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలకు ఒక్క బ్రాంచ్‌కు కూడా క్రీడా మైదానం లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా శ్రీచైతన్య విద్యా సంస్థలలో అర్హతలు లేకున్నా.. వారిని ప్రిన్సిపాల్‌గా ఏర్పాటు చేసుకున్నారు. డీఈఓ కార్యాలయంలో ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు సబ్మిట్ చేశారా.. లేదా.. అన్నది ఎంక్వయిరీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు యూనిఫాం బూట్లు సక్సెస్ తదితర స్టేషనరీ మెటీరియల్‌ను విద్యా సంస్థలలోనే కొనుగోలు చేయాలని తల్లితండ్రులకు హుకుం జారీ చేస్తున్నారు. ఈ సమస్యలపై ప్రత్యేకమైన విచారణ జరిపి జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్బి నాయకులు విజయ్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, పవన్, ఎస్ఎఫ్ఐ శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమారుడి నిశ్చితార్థంకు హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,జూన్ 07,మనంన్యూస్:** హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర విద్య శాఖ,మున్సిపల్‌శాఖలమాజీమంత్రి ఆదిమూలపు సురేష్ కుమారుడి నిశ్చితార్థ కార్యక్రమానికి మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాటు కుటుంబ సభ్యులు,పెద్ద కుమారుడు వైసీపీ యువ నాయకుడు డాక్టర్ స్వామి దినేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు త్వరలోనే కాబోయే నూతన వధువరులను దీవించారు.బామ్మర్ది మాజీ మంత్రి ఆదిమూ లపు సురేష్‌కుటుంబసభ్యులకుశుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరంశుభ వివాహంనిశ్చితార్థంవిందుభోజనంలో పాల్గొన్నారు.అనంతరం మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యేలు మనసువిప్పి మాట్లాడుకుంటూ ముచ్చట టించుకోవడం విశేషం.

## బక్రీద్ సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు



**గోరంట్ల జూన్ 7 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ శ వి.రత్న ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. గోరంట్ల పట్టణంలో స్థానిక సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో మసీదులు, ఈద్గా, ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు.బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. మండలవ్యాప్తంగా బక్రీదు పండుగ ప్రశాంతంగా జరిగే విధంగా స్థానిక పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు

# భక్తిశ్రద్ధలతో బక్రీద్

**హిందూపురం టౌన్ జూన్ 07 (మనంన్యూస్) :** పట్టణంలో జామియా మస్జీద్ నందు ముస్లిం సోదరులు చేసుకున్న బక్రీద్ పండుగలో శనివారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు,వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ అందరికీ సంతోషాన్ని అందించాలని కోరుకుంటూ, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సహోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదర, సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ముత్తువలి నూరుల్లా, అమర్నాథ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతికి తీవ్ర సంతాపం...ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతి

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి జూన్ 7 మనంన్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు తండ్రి మాజీ ఎమ్మెల్యే సింహాచలం శనివారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే సింహాచలం మృతి పార్టీకి తీరని లోటనీ , ఆయన మృతికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రగాడ సానుభూతిని తెలిపారు

# నిందితులపై ఫోక్సో కేసు నమోదు చేయాలి

- బాలిక కుటుంబానికి 50లక్షలు ఎక్స్‌గ్రేషియా, 10ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలి
- జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్




**అనంతపురం, జూన్ 07, మనంన్యూస్ :** రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనర్ బాలికపై 14 మంది యువకులు అత్యాచారం చేసి గర్భవతి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విద్యుత్ నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆ బాలికకు తండ్రి లేకపోవడం, తల్లికి మతిస్థిమితం సరిగా లేనందున అమాయకురాలైన ఆ బాలిక పట్ల గ్రామంలోని పదుల సంఖ్యలో యువకులు అసభ్యకరంగా ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అన్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా మైనర్ బాలికపై బలవంతపు అత్యాచారంచేయడానికి బట్టి చూస్తే నిందితులంతా పథకం ప్రకారమే చేయడం జరిగిందని తెలుస్తుందన్నారు. రాష్ట్ర దళిత మహిళ హోం మంత్రి కూడామహిళలు,బాలికలపైజరుగుతున్న అత్యాచారాలనుఅరికట్టడానికిప్రత్యేక చొరవ చూపాలన్నారు.ముఖ్యంగాదళిత,గిరిజనులు ఓట్లతో అఖండ మెజార్టీతో గెలిచిన కూటమి ప్రభుత్వం తక్షణం ఇలాంటిసంఘటనలుపునరావృతంకాకుండా నిందితుల్ని అరెస్టు చేసి ఉరిశిక్ష పడే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలియజేశారు.

## భక్తి శ్రద్దలతో అమరాపురం హేమావతిలలో బక్రీద్ వేడుకలు



**అమరాపురం,జూన్ 07,మనం న్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం,ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన హేమావతిలలో శనివారం ముస్లీమ్ సోదరులు భక్తి శ్రద్దలతో ఘనంగా బక్రీద్ పర్వదినం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఈద్గా మైదానం చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసారు.లోక కల్యాణర్థం ప్రార్థనలు నిర్వహించారు.ముస్లీం సోదరులు ఇకరికీఒకరు పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండలంలోని అన్నివర్గాల ప్రజలకు ముస్లీం మత పెద్దలు,ముస్లీం సోదరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ సందర్బంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు చేపట్టారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లీం సోదరులు,యూత్స్,పిల్లలు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అగళి, జూన్ 07మనంన్యూస్ :** ఈ నెల 9వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు మడకశిరశాసనసభ్యులుఎం.ఎస్. రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగే వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. మండలంలోని టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు, పార్టీ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, వార్డ్ మెంబర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, చెరువు ఆయకట్టు అధ్యక్షులు, డైరెక్టర్లు, డీలర్లు, పార్టీ అనుబంధ కమిటి సభ్యులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్.కుమారస్వామి కోరారు

# దాన గుణ సంపన్నుడు 'దాసరి వెంకట రమణుడు'



- నిరుపేదలకు ఆర్థిక సహాయం అందించి ప్రజా సేవకుడిగా గుర్తింపు తెచ్చుకున్న నాగులగుడ్డం దాసరి వెంకటరమణ
- సింగనమల మండలంలో పేదల ఇళ్లలో శుభ, అశుభ కార్యాలు జరిగితే మొదట గుర్తొచ్చే వ్యక్తి సింగనమల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగులగుడ్డం వెంకటరమణ
- వందల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆపద్బాంధవుడిగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న నాగుల గుడ్డం దాసరి వెంకటరమణ









**అనంతపురం జూన్ 7 మనంన్యూస్ :** సింగనమల మండలం నాగుల గుడ్డం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి వెంకటరమణ నిరు పేదలను ఆదుకోవడంలో ముందుంటున్నాడు. ఆపదలో ఉన్నామని అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించే వ్యక్తిగా, దాన గుణ సంపన్నుడిగా మండలంలో సుప్రసిద్ధ సేవా భావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. వందల కుటుం బాలకు ఆర్థిక సహాయం అందించి ఆపద్బాంధవుడిగా నిలిచాడు. నిరుపేదల పెళ్లిళ్లకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నాడు. నిరుపేదల ఇళ్లలో మరణాలు సంభవిస్తే అంతిమ సంస్కారాలకు కూడా ఆర్థిక సహాయం అందించి కుటుంబాలకు ధైర్యం చెబుతున్నాడు. సింగనమల మండలంలో దాసరి వెంకటరమణ అంటే తెలియని వారు ఉండరు. శనివారం సింగనమల మండలం గురుగుంట్ల గ్రామానికి చెందిన మాచర్లప్ప మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆపద్బాంధవుడిగా పేరు పొందిన నాగులగుడ్డం దాసరి వెంకటరమణ గురు గుంట్ల గ్రామానికి వెళ్లి మాచర్లప్ప మృతదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించాడు. మృతుడి కుటుంబానికి అంతిమ సంస్కారాల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించాడు. గత వారం కిందట మాచర్లప్ప కుమారుడి వివాహానికి కూడా నాగుల గుడ్డం దాసరి వెంకటరమణ పదివేల రూపాయలు అందించాడు. అదేవిధంగా సింగనమల మండల కేంద్రంలో శనివారం జెడ్.భాస్కర్ సతీమణి మృతి చెందింది. విషయం తెలుసుకున్న నాగులగుడం దాసరి వెంకటరమణ జెడ్.భాస్కర్ నివాసానికి వెళ్లి పరామర్శించాడు. ధైర్యంగా ఉండాలని జెడ్.భాస్కర్ కు ధైర్యం చెప్పాడు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగులగుడం దాసరి వెంకటరమణ చేస్తున్న కార్యక్రమాలు యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి వెంకటరమణ వస్తున్నాడు అంటే గ్రామాల్లో యువకులు పనులు వదిలేసుకుని ఆయన రాక కోసం ఎదురుచూసే విధంగా వెంకటరమణ నిరుపేద లను ఆదుకుంటున్నాడు. మండలంలోని నిరుపేద కుటుంబాలకు దాసరి వెంకటరమణ దేవుడిగా నిలిచాడు.







## యోగాతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుంది

### జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం జూన్ 07 మనంన్యూస్ప్రతినిధి :** యోగాతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొం దుతుందని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా, ఈశా ఫౌండేషన్, పంచాయితీ రాజ్ శాఖ సం యుక్త ఆధ్వర్యంలో స్థానిక యం.వై.ఆర్ ఫంక్షన్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన యోగా కార్యక్ర మంలోఆమెముఖ్యఅతిధిగాపాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, ఉద్యోగస్తులతో కలిసి యోగా శిక్షకులచే సూచిం చిన యోగాసనాలను వేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ యోగా మన భారత సంస్కృతిలో ఒక భాగమని, భావి తరాలకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెం చాలన్నారు. యోగా వలన మానసిక, శారీరక ధృడత్వం పెంపొందుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ, డి.యం అండ్ హెచ్.ఓ, యం.పిడి.ఓ లు, డిప్యూటి యం.పిడి.ఓ లు, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇతర పంచాయితీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మచిలీపట్నం రైలును పుట్టపర్తి వరకు పొడగించాలి



**అనంతపురం, జూన్ 7 మనంన్యూస్ :** ధర్మవరం-మచిలీపట్నం మధ్య తిరిగే ఎక్స్ప్రెస్ ట్రైన్ను ధర్మవరం నుంచి పుట్టపర్తి వరకు పొడిగిం చాలని వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కలమర్ల సంజీవరెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ని లేఖ ద్వారా కోరారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి జిల్లా కేంద్రం నుంచి విజయవాడ సమీప పరిసరాల్లో వందలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, వారి రాకపోకలకు ఇది ఉపయోగపడుతుందని తెలియజేశారు. పుట్టపర్తి నుంచి ప్రశాంతి ఎక్స్ప్రెస్ మాత్రమే విజయవాడ వైపు రైలు ఉండటం వలన రద్దీ ఎక్కువ అవుతుందని, కావున ధర్మవరం%-% మచిలీపట్నం డైలీ ఎక్స్ప్రెస్ను పుట్టపర్తి వరకు పొడిగించాలని, కొండవీటి ఎక్స్ప్రెస్ను రోజు మార్చి రోజు కాకుండా ప్రతిరోజు బెంగళూరు నుంచి పుట్టపర్తి మీదుగా వెళ్లేటట్లు చూడాలని కోరారు.

## బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జూన్ 10వ నుంచి జూన్ 25వ తేదీ వరకు పలు కార్యక్రమాలు



**అనంతపురం జూన్ 7 మనంన్యూస్ :** జూన్ 9, 2025 నాటికి కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల వద్దకు చేర్చడం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అధిక సంఖ్యలో ప్రజలకు అందించడం సేవా సుపరిపాలన పేదల సంక్షేమం వికసిత్ భారత్ ఆధారంగా కార్యక్రమాల నిర్వాహణ జిల్లా స్థాయి కార్యశాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు కె. రాజేష్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యా లయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి , పూర్వ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు , అంకాల్ రెడ్డి , లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యూపీఏ మరియు ఎన్ డి ఏ ప్రభుత్వాల పనితీరుల తులనాత్మక విశ్లేషణ మరియు వికసిత్ భారత్బి 2047 అమృతకాలం దిశగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యొక్క కృషిని ప్రచారం చేయడానికి బిజెపి ప్రభుత్వం యొక్క విధానాలు మరియు విజయాల పట్ల అవగాహన పెంచడానికి జాతీయ పార్టీ జూన్ 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చిందని అందులో భాగంగా 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ సంకల్ప సహకారం జిల్లాలో మేధావులతో ఒక సదస్సు కార్యక్రమం, జూన్ 13,14, 15 తేదీల్లో వికసిత్ బారత్ సంకల్ప సభ నిర్వహించి ఆ సభలో వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయించాలని, జూన్ 15 నుండి 20 తేది వరకు ఇంటింటా ప్రచారం చేయాలని, జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాజకీయాల కతీతంగా యోగా దినోత్సవ వేడుకలు ప్రతి మండలంలో నిర్వహించాలని, జూన్ 23వ తేదీ డాక్టర్శ్యామ్ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా హల్ మీటింగ్ లు,నిర్వహించాలని, జూన్ 25వ తేదీ నాటికి ఇందిరా గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆనాటి క్రూరత్వం మరియు ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన యొక్క చీకటి జ్ఞాపకాలు అందరికీ తెలియజేయడం కోసం జిల్లాలో సెమినార్లు నిర్వ హించాలి. ఈయొక్క కార్యక్రమాలకి బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర మంత్రులు పాల్గొంటారని జిల్లాలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ 15 రోజులు పాటు కేంద్రం ఇచ్చినటువంటి కార్యక్రమాలు తూ.చ తప్పకుండా నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోవెంకటేశ్వర్రెడ్డి,చిరంజీవి రెడ్డి, రత్నమయ్య, లలిత్కుమార్జిల్లాప్రధానకార్యదర్శిలు అశోక్ రెడ్డి, ఆది నారాయణ,మల్లారెడ్డి,విశ్వనాథ్, జగన్మోహన్, జిల్లా నలు మూలలనుండిబిజెపినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



